ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phones: Editorial — 74003
Office — 72244

LARGEST CIRCULATED TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం **

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

నంపుటి 5 : సంచిక 344 ★ సికిందరాబాద్ 17-9-1965 శుక్రవారం ★ 6 పేజీలు: 7 పైసలు

ఆంధ్రభూమి చందారేటు

	వెంటనే చెల్లిస్తే	కోరితే చెల్లిస్తే	నిర్ణీత కాలం
సంవత్సరానికి	30.60	30.00	[illegible]
అర్ధ సంవత్సరానికి	15.30	16.00	20.00
మూడు నెలలకు	7.65	8.50	10.50
ఒక నెలకు	2.55	—	—

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్లాసిఫైడ్ 99 అంకెలవరకు కాలం అంకెకు	$ 4.00
కంట్రాక్టు 100 అంకెలు 12 నెలలకు	" 3.00
కంపెనీ, టెండర్లు, కోర్టు నోటీసులు	" 6.00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	" 4.00

అడ్వర్టయిజ్‌మెంటు మేనేజర్
ఆంధ్రభూమి,
సికింద్రాబాద్ (అం.ప్ర.)
వివరాలకు

111257

ఇచ్చాగిల్ కాలువ దాటి పురోగమనం

మూడురంగాలనుండి మన దళాలు లాహోర్‌ను కమ్ముకుంటున్న సూచన

సియాల్‌కోట్‌లో మరి 26 శత్రు టాంకుల ధ్వంసం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 (పి. టి. ఐ)

పశ్చిమ పాకిస్తాన్ రాజధాని అయిన లాహోర్‌కు రక్షణగా అగడ్తవలె ఉపయోగపడుతున్న ఇచ్చాగిల్ కాలువను మన గస్తీసైనికులు నేడు దాటిన ఫలితంగా ఆ నగరం మన సేనల వశమయ్యే అవకాశం ఏర్పడింది.

సియాల్‌కోట్ రంగంలో నేడు జరిగిన యుద్ధంలో మన సైనికులు 26 పాకిస్తానీ టాంకులను ధ్వంసంచేసారు. చెక్కుచెదరకుండా ఉన్న నాలుగు టాంకులను వశపరచుకున్నారు.

ఖేమ్‌కరన్ రంగంలో శత్రుసైన్యాలు మన కౌలిపై నిన్న మూడుసార్లుదాడి జరిపాయి వీటిని మన సైనికులు తిప్పికొట్టారు. శత్రువులకు భారీనష్టం సంభవించినది. మనవారు 60 మంది శత్రుసైనికులను హతమార్చి మన దళాలు ముందుకు పురోగమిస్తున్నాయి

పూంఛ్ రంగంలో మన దళాలు తమ బలంపెంచుకొని పూంఛ్‌కు ఉత్తరంగాగల ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆదుపులోకి తెచ్చుకున్నాయి.

ఈ రంగంలో మన సైనికులు భారీ ఎత్తున చెక్కు చెదరని ఆయుధాలను మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు మనవారు 1000 హాండ్ గ్రెనేడ్‌లను, 400 పొగ బాంబులను, 90 వేల తుపాకీగుండ్లను 68 పెట్రోల్ ఫీల్డ్ గ్రెనేడ్‌లను స్వాధీనం చేసుకున్నారు. టాంకులనువిధ్వంసంచేసేబాంబులనుకూడా స్వాధీనం చేసుకున్నారు.

అస్సామ్ తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో శత్రుదళాలు యీ నెల 14వ తేదీన దుమాబారి ప్రాంతంపై 800 గుండ్లు కాల్చాయి. మన సైనికులు ఎదురుకాల్పులు జరిపారు. మన దళాలకు నష్టం సంభవించలేదు శత్రువులకు ఎంతనష్టం కలిగినదో తెలియదు.

లాహోర్ రంగంలో బాఘా, కాల్రా కాహూర్ ప్రాంతాలమధ్య ప్రవహించే ఇచ్చాగిల్ వద్దనే పలుకాపుల మంది మన గస్తీసైనికులు దాటారు ఈ కాలువపై ఉన్న వెక్కు వంతెనలను కూల్చివేయడంద్వారా మన సైనికులు ముందుకు పాగిపోకుండా శత్రుసేనలు అవరోధం కల్పిస్తున్నారు వంద అడుగుల వెడల్పు 15 అడుగుల లోతుకల ఈ కాలువను

(మిగతా రేవ పేజీలో)



లాహోర్ రంగంలో ఇటీవల మనకు పట్టుబడిన అనేక టాంకులలో ఇదొకటి

ఇప్పటికి 1847 మంది పాకిస్తానీ సైనికుల మరణం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 (పి. టి. ఐ)

పాకిస్తాన్ సైన్యాలకి విపరీతంగా జనవష్టమూ ఆయుధనష్టముకాబట్టి నది పాకిస్తాన్‌తో పోల్చి చూసుకుంటే మనకుకాబట్టి నష్టం చాలా తక్కువ.

పాకిస్తాన్ ఇంతవరకూ 55 విమానాలు కోల్పోయింది. మొత్తం 284 పాకిస్తానీ టాంకులు ధ్వంసమైనాయి. వీటిలో నిప్పుంటికోసహా పట్టుబడ్డ కాలుగుటాంకులతోసహా మొత్తం 84 టాంకులు మన సేనల వశమయాయి

గత నెల 5వ తేదీనుండి నిన్నటి వరకూ 16 మంది అధికారులతో సహా 1847 మంది పాకిస్తానీ సైనికులు మరణించారు వీరుగురు అధికారులతో సహా 320 మంది శత్రుసైనికులు పట్టుబడ్డారు.

ఇదే కాలంలో 37 మంది అధికారులతో సహా 612 మంది మన సైనికులు అమరులు కాగారు. 50 నుండి 60 వరకూ మన టాంకులు ధ్వంసమైనాయి.

గఫార్ ఖాన్ స్వదేశం వెళ్లరట

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 యు.ఎన్.ఐ

ఖాన్ వాయకుడు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ పాకిస్తాన్‌కు తిరిగి వెళ్లరని తెలుస్తున్నది.

కృషి విఫలం కాలేదని ఉథాంట్ ప్రకటన

భారత పాకిస్తాన్ దేశాలమధ్య చర్చలు జరగాలని ప్రతిపాదన

లండన్, సెప్టెంబర్ 16

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ లండన్ విమానాశ్రయంలో విలేఖరులతో మాటాడుతూ, భారత పాకిస్తాన్ దేశాలలో తన దౌత్యం విఫలం కాలేదని అన్నారు. తన ఆశావాదానికి హేతువేమిటని ప్రశ్నించగా, "రేపు నా నివేదికను చూచిన తరువాత మీకే తెలుస్తుంద"ని ఉథాంట్ అన్నారు.

బొంబాయి నుండి న్యూయార్కు వెడుతూ ఆయన ఇక్కడ కొద్ది సేపు ఆగారు విదేశాంగశాఖ మంత్రి మైఖేల్ స్టీవర్ట్‌తో చర్చల అనంతరం ఉథాంట్ పైవిధంగా అన్నారు

నాయకుల సమావేశం

బొంబాయి, సెప్టెంబర్ 16 పి. టి. ఐ

భారత పాకిస్తాన్ దేశాల అధిపతులు సమావేశం కావాలని ఉభయదేశాల మధ్య సంఘర్షణలను నివారించే విషయమై చర్చలుజరగాలని సమితి కార్యదర్శి ఉథాంట్ నిన్నటిదినం విలేఖరులతో సూచించారు.

మన విజయం కోరుతూ మద్రాసులో వేద మంత్రపఠనం

మద్రాసు సెప్టెంబర్ 16 (పి. టి. ఐ)

శత్రువులపై ఇండియాకువిజయం దక్కురడానికి కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకరాచార్యులవారి ఆదేశానుసారం ఇక్కడ శివాలయాలు, వైష్ణవాలయాలలో ప్రతిరోజు ఉదయం గంటన్నరసేపు సుమారు 40 మంది వేద పండితులు వేద మంత్రాలను పఠిస్తున్నారు.

ఈ కార్యక్రమం గత సోమవారంనాడు ప్రారంభమైంది ఈ నెల 22వ తేదీ పురుషసూక్త హోమముజరిపి ఈ కార్యక్రమాన్ని సమాప్తి చేస్తారు.

ఢిల్లీకి హైకోర్టు

న్యూఢిల్లీ సెప్టెంబర్ 16 (యు ఎన్ ఐ)

ఢిల్లీకి ప్రత్యేక హైకోర్టును నెలకొల్పాలని మంత్రి వర్గం నేడుతీర్మానించింది ఈ హైకోర్టుకు హిమాచల ప్రదేశ్‌పై కూడా అధికారం ఉంటుంది

పాకిస్తాన్ షరతులు సమ్మతం కావు

ఉథాంట్‌కు స్పష్టం చేసినట్టు లోకసభలో ప్రధాని శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 (యు. ఎన్. ఐ)

యుద్ధ విరమణకు పాకిస్తాన్ విధించిన మూడు షరతులలో ఏఒక్కటికూడా భారత ప్రభుత్వానికి అంగీకారయోగ్యం కాదని లోకసభలో ప్రధానిశాస్త్రి హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌తో జరిపిన చర్చలపై సభలో ప్రకటన చేస్తున్న ప్రధాని భారత పాకిస్తాన్ దేశాల కాంతిగా మనడం ఉభయ దేశాల శేయస్సు దృష్ట్యా అవసరమంటూ నిన్న రావల్పిండిలో పత్రికా విలేకరులతో మాటాడుతూ అయూబ్ ఖాన్ అన్నమాటలను ప్రస్తావించి. ఇదే గనుక అయూబ్ మనస్సు మారినదనానికి నిదర్శనమైతే అది శుభసూచకమని అన్నారు.

"ఇదేగనుక అయుపకుకలిగిన కొత్త దైన, హృదయపూర్వకమైన ఆలోచన అయినట్టయితే ఈ ఆలోచన అయినకు ఎంత ఆలస్యంగానైనప్పటికీ హర్షించదగినదే" నని ప్రధాని అన్నారు.

"కాని గత అనుభవాలను బట్టి చూడగా అట్టయితే ఇవన్నీ ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని పెడదారి పట్టించడానికి పాగిమ్మన్న దుష్ప్రచారమే వినా తప్పదు

"ఇదివరలోకూడా ప్రెసిడెంట్ అయూబ్ శాంతివల్లకలిగే లాభాలను గురించి ఉపన్యాసాలిచ్చారు. ఆ పెనుకమ్ముదట కశ్మీర్‌లో, తర్వాత కాశ్మీర్‌లో అకారణంగా దురాక్రమణ తర్యాతు పాల్పడ్డారు."

ఇండియావట్ల ద్వేషం, శత్రుత్వంపట్ల

(మిగతా రేవ పేజీలో)

మన దళాలు ముందుకు సాగితే ఏరోజైనా లాహోర్ పతనం కావచ్చు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 (యు ఎన్, ఐ)

లాహోర్‌కు 6 మైళ్ళ దూరంలో ఉన్న ఇచ్చాగిల్ కాలువను భారత సైన్యాలు దాటటం, కేవలం శాస్త్రీయ సైనిక తర్కమో, లేక లాహోర్ మీదకు నిజమైన పురోగమనమో వచ్చే 48 గంటలు నిరూపిస్తాయని యు ఎన్ ఐ మిలిటరీ విలేకరి అభిప్రాయ పడుతున్నారు

నిజమైన పురోగమనమే అయితే ఏరోజైనా లాహోర్ పతనంకావచ్చు.

లాహోర్ రంగంలో శత్రుసైన్యాలు అమెరికా తయారీ టాంకు విధ్వంసక చోదక క్షిపణులను ప్రయోగించటం మొదలుపెట్టి, యుద్ధంలో నూతన విధానాన్ని ఉల్లంఘించాయి యితే అంతమాత్రానికే మన దళాల పురోగమనాన్ని అవి నిరోధించలేకపోతున్నాయి.

టాంకు విధ్వంసక చోదక క్షిపణులు ఆకర్షణశక్తివల్ల మాటిగా టాంకు ఇంజన్ మీదకుపోయి టాంకును ధ్వంసం చేయగలవు బాటికి గురితో నిమిత్తం లేదు. ఇప్పటికే వందలాది క్షిపణులను పాకిస్తాన్ ఉపయోగించింది ఇలాంటి భయంకర క్షిపణులను వేలకొలది అమెరికా పాకిస్తాన్‌కు బహుళా సరఫరాచేసి ఉండవచ్చు

సియాల్‌కోట యుద్ధరంగంలో మన దళాలు ముందుకు సాగటానికి ఇంకా అవకాశం కలుగలేదు. చిన్నచిన్న స్థావరాలనుమాత్రం వశపరుచుకొన్నాయి.

లాహోర్ సియాల్‌కోట యుద్ధరంగాలలో మనదళాలు తీవ్రంగాపురోగమనం చేయకుండా రెండుకారణాలు ఉండవచ్చును.

పాకిస్తాన్ భూభాగాన్ని గాని లాహోర్ సియాల్‌కోట్‌లాంటి భారీ పట్టణాలుగాని ఆక్రమించి స్వాధీనపరచుకోటం మనయుద్ధ లక్ష్యం కాదు ఇది మొదటి కారణంగా భావించవచ్చు

రెండోకారణ మేమిటంటే శత్రుసైన్యాల కవచబలాన్ని ముందుకు రానిచ్చి ధ్వంసం చేయటం మన ముఖ్యోద్దేశం

ఈ రెండు ఆశయాలు సాధించటంలో మనం ఎంత విజయవంతులమైనా, యుద్ధమన్న తర్వాత, ఈ 20వ శతాబ్దంలో గూడా పట్టణాలు నిర్దిష్ట ప్రదేశాలు ఆక్రమించి స్వాధీనపరచుకోటం తప్పదు

ప్రస్తుతం పోరాటం జరుగుతున్న రంగాలను పర్యావలోకించితే పైచేయి మనదిగాకనిపిస్తుంది. అయినాఆత్మవిశ్వాసబలంతో ఉద్ధృతంగా శత్రుసైన్య వ్యూహాన్ని ఛేదించి ముందుకు సాగితే గాని విజయలక్ష్మి మనలను వరించదని స్పష్టంగా వర్ణిస్తోంది.

నేడే రాత్రి 8 గంటలకు ప్రారంభం!

గ్రేట్ ఓరియంటల్ సర్కస్

పెరేడ్ గ్రౌండ్స్, సికిందరాబాద్

హైదరాబాద్ మేయరు

శ్రీమతి వి. సరోజినీదేవిపుల్లారెడ్డి

సర్కస్‌కు ప్రారంభోత్సవం చేయడానికి దయతో అంగీకరించారు. 13 వ తేదీ నుంచి రోజు 2 ఆటలు: సా॥ 5—00. రాత్రి 8-15 లకు శని, ఆదివారాలలోను, సెలవు రోజులలోను మ. 2 గంటలకు మ్యాట్నీ

GREAT ORIENTAL CIRCUS



పంచలబాన్ని కలిగించే అనిర్వచనీయమైన అయిటములు: బార్-బ్యాలెంబూ రివాల్వింగు జంతువులు ప్రదర్శించేఅద్భుతమైనఫీటు పంటితో 500 పౌన్లు బరువును లేవనెత్తడం 40 అడుగుల జిప్-జాప్, గోళాకార చట్రంలో మోటారు సైకిలు నడపడం, అత్యంత ఎత్తున బ్యాలన్సు చేసే ఫీట్లు 60 మంది అందమైన అమ్మాయిలచే సైకిలు ఫీట్లు, భారీ పైమంచి పనుగును నడిపించడం. ఎత్తుమీద నిచ్చెనతో బ్యాలెన్సింగు మొదలైనవి

రేట్లు	బాక్సు (సింగిల్)	మొదటి తరగతి	2 వ తరగతి	గ్యాలరీ
పెద్దలకు	రు 3-50	2-50	1-25	0-70
8 వేళ్ల లోపు పిల్లలకు	2-50	1-50	0-80	0-40

గ్యాలరీ తప్ప మిగిలిన ఉన్నత తరగతులన్నిటికీ సర్కస్ వద్ద రోజు ఉదయం 8 నుంచి 11-30 వరకు అడ్వాన్సుబుకింగ్ గలదు. ఫోన్: 76018

(A.A.)

పనామా
ఇవి చివరి
పీల్చువరకూ
మంచివి

ప్రత్యేకతతో చేయువారు:
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి - 56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

GT. (P) 6171

Greens' Advtg.

పంచాంగం

శుక్రవారం 17 సెప్టెంబర్ 65

శ్రీ విశ్వావసు నామ సంవత్సర భాద్రపద కృష్ణపక్ష పౌర్ణమి భాస్కర (తెల్లవారి జామున) గం. 4-08 నిం॥ వరకు, తదుపరి అష్టమి రోహిణీ భాస్కర గం. 12-02 నిం॥ వరకు తత్పశ్చాత్ కృష్ణగౌర వర్జ్యం పాయంత్రం గం 4-21 నిం॥ నుండి గం 5-56 నిం॥ వరకు.

దినమంతయు సర్వసాధారణముగా శుభము. ఉదయము కొత్తవ్యాపారములను ప్రారంభించుటకూ, వ్యాపార ఒప్పందములకూ, భూములు, గృహములు కొనుగోలు చేయుటకూ బంధుమిత్రుల మందియు, ఉన్నతాధికారుల మందియు సహాయాపేక్షకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ శుభము.

మధ్యాహ్న పాయంసమయము వ్యాపారసంబంధ విషయములకూ, పొరసఖత, కళారంగసంబంధ విషయములకూ బహిరంగ సభలకూ ప్రాముఖ్యతనీకూ ఉంటుంది.

వ్యాపారరంగం :- వేడి బంగారములు, ప్రతి జనవారా, పాటలు తెర్ల ధరహెచ్చును. నూనెలు, నూనె గింజలు యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

శుక్రవారం17సెప్టెంబర్65

విఫలమైన మధ్యవర్తి : మన కర్తవ్యం

సామధేయంలో నేతిబీరకాయ వంటిది భద్రతామండలి. అన్యాయానికి దురాక్రమణకూ గురియైనవారికి భద్రత చేకూర్చడం ఆ సంస్థ విధి. భారత — పాకిస్తాన్ పోరాటంలో "భద్రతా"మండలి ఎవరికి భద్రత చేకూర్చుతున్నది? మనకు కాదనేది నిష్ఠురం. ఒకవంక మనం దురాక్రమణకు గురి అవుతూంటే, పాక్ నియంతను అదుపులో పెట్టడం యిష్టంలేక "తటస్థ"మే పోరాటం విరమించండి అని సలహా చెప్పుతున్నది!

భద్రతామండలి పంపించగా వచ్చిన ఉథాంట్ సమర్థత్తిత్వ ప్రయత్నాలు విఫలమైనాయి. అయన కృషి విఫలమవుతుందని ముందే అందరికీ తెలుసు. ఏమీ సాధించలేకపోయినందుకు కాధ్యత నిస్సందేహంగా ఆయనదికాదు. ఎవరో పంపిస్తే మధ్యవర్తిగా వచ్చారు వేరస్టులు పాక్ నియంతలేనని ఆయనకు తెలుసు. ముందు తన రిపోర్టులో అదే వ్రాశారు. ఐనాసరే భద్రతామండలి బలవంతంచేసి ఆయనను పంపించింది

ఉథాంట్ చిత్తశుద్ధిని, ఉదాత్తతను అంతర్జాతీయంగా ఆయన ఉన్నత పదవిని మన ప్రభుత్వం గౌరవించింది మన ఆత్మగౌరవానికి భంగం కాకుండా ఎంతవరకూ సహకరించడం సాధ్యమో, రాజీకి అంగీకరించడం సాధ్యమో అంతవరకూ ఒప్పుకుంది. మన శాంతి ప్రియత్వానికి అంతకన్న రుజువే ముంటుంది? రావల్పిండిలో ఉథాంట్ సాధించినది శూన్యం. పాకిస్తాన్ యుద్ధోన్మాదులగొంతెమ్మకోర్కెలు తెలుసుకుని వాటిని మనపద్దకు మోసుకువచ్చారు

వాటిని ఆమోదించాలని చెప్పకపోయినా, పోరాట విరమణ చేయవలసిందని మనకు సలహా చెప్పారు మన ప్రభుత్వం తిరస్కరించింది ఐతే ఒక్క విషయం బాధ కలిగిస్తుంది యుద్ధోన్మాదులెవరో తెలుసుకున్న తర్వాత కూడా మనకు అలాంటి సలహా చెప్పడానికి ఉథాంట్ గారికి మనస్సు ఎలా ఒప్పిందో! అంతరాత్మ బాధించలేదా? నైతిక విలువల పరిత్యాగానికైనా ఒక అవధి ఉండాలికదా! అయూబ్, భుట్టోల వికటాట్టహాసాలు తన చెవిని మార్మోగిస్తున్న సమయంలోనే మనకు శాంతి ప్రబోధించారు!

ఉథాంట్ కూ తన కూ మధ్యనడిచిన ఉత్తరప్రత్యుత్తరాలను ప్రధాని శాస్త్రి లోక్‌సభకు సమర్పించారు. మనప్రభుత్వంఎ తనసౌమ్యాన్ని ప్రదర్శిస్తున్నదో వాటివల్ల విదితమవుతుంది.

భద్రతామండలి తిరిగి సమావేశం కాలోతున్నది. మధ్యవర్తిత్వపు కృషి విఫలాలను రిపోర్టుప్రాసి ఉథాంట్ గారు సమితికి సమర్పిస్తారు. దానిపై చర్చ జరుగుతుంది. అగ్రరాజ్యాల ధోరణి ఎలా ఉంటుందో వేచి చూడాలి. వాళ్లలో హృదయ పరివర్తనం వస్తుందనే ఆశ మాత్రం అనవసరం. కరడుగట్టిన కుటిల రాజకీయ తంత్రజ్ఞులతో మనం వ్యవహరిస్తున్నాము. తమ స్వప్రయోజనాలే తప్ప న్యాయాన్యాయాలు వారికక్కరలేదు. అంగ్లో-అమెరికన్ పాలకుల ముద్దుబిడ్డ పాకిస్తాన్. ఆ ముద్దుబిడ్డ తుంటరిగా తయారై పక్క యింటికి నిప్పుపెట్టివాపరే. సరదకు అతడు అందులో తప్పు కనిపించదు. తుంటరికి బుద్ధి చెప్పడానికి ప్రయత్నిస్తే "శాంతి శాంతి!" అని పరిగెత్తుకుంటూ వస్తారు.

ఉథాంట్ భద్రతామండలికి సమర్పించే రిపోర్టు నేడు బహిరంగం కావచ్చునని తెలుస్తున్నది. పాక్ నియంతల నుండి ఆయనకెట్ట సహకారమూ లభించలేదు. పైగా భుట్టో యుద్ధ ప్రలాపాలు ఘోరస్థాయినందుకున్నాయి. "వెయ్యేళ్లు పట్టినా సరే పోరాడి తీరుతాము" అని భుట్టో హుంకరించాడు. పాకిస్తాన్ వేరాలను కొంత వరకైనా భద్రతామండలికి ఉథాంట్ నివేదిస్తారా?

పరిస్థితి తీవ్రతను ప్రమాదాన్ని అంగ్లో-అమెరికన్ రాజ్యాలు యిప్పటికైనా గ్రహించి పాక్ నియంతలను అదుపులో పెడతారా? లేక పోతే మొత్తం ఆసియాకు ప్రమాదంవచ్చే అవకాశం ఉంది. అదే జరిగితే పూర్తి బాధ్యత వహించవలసింది అంగ్లో-అమెరికన్ పాలకులే!

ఇప్పుడు మన కర్తవ్యమేమిటి? ఈ పోరాటం ఎంతవరకూ కొనసాగుతుంది? పర్యవసానమేమిటి? — అనే ప్రశ్నలు మనకు మిగిలాయి. మన ఆశయాలు స్పష్టమైనవి (i) జమ్మూ-కాశ్మీర్ కోసం ముందెన్నడూ పోరాడినట్లే పోరాడుతాము. సరిహద్దు అతిక్రమణలూ దురాక్రమణలూ శాశ్వతంగా నిలిచిపోవాలి (ii) జమ్మూ — కాశ్మీర్ రాష్ట్రం (పాకిస్తాన్ దురాక్రమణలో ఉన్న భాగంతో సహా) స్వతంత్రభారతంలో అంతర్భాగం. ఆ సత్యానికి తిరుగులేదు. ఈ సమస్యపై బేరసారాలు జరిపే హక్కు పాకిస్తాన్‌కు కాదు గదా పరిపంచంలో ఏరాజ్యానికీ లేదు. (iii) పై రెండింటికీ పాకిస్తాన్ ఒడబడి తుంటరి దురాక్రమణ చర్యలు మానుకుంటానని హామీ యివ్వాలి.

ఆ హామీ యిచ్చినవాడు పాకిస్తాన్‌తో మనకు పేచీలేదు స్నేహంగా ఉండడానికి మనం సంసిద్ధంగా ఉన్నాము. లేదా కాశ్మీర్ మన సంరక్షణంచేయడం కోసం మనం ప్రతిచర్య తీసుకుంటాము. మళ్లీ మళ్లీ మన భూభాగంపై పాక్ నియంతలు దాడి జరపకుండా వాళ్ల మిలిటరీ పాటవాన్ని నిర్వీర్యం చేయవలసిన అగత్యం మన కేర్పడింది. తన సేనల్ని మన భూభాగంనుండి పాకిస్తాన్ ఉపసంహరించినరాడు పోరాటం దానంతటదే ఆగిపోతుంది. పాకిస్తాన్ భూభాగం ఒక్క అంగుళం కూడా మనకక్కరలేదు

అందువల్ల పోరాటాన్ని ఆపుచేయడం పాకిస్తాన్ చేతులోనూ భద్రతామండలి చేతులోనూ ఉంది. వాళ్లకు చిత్తశుద్ధి ఉంటే తక్షణంలో నిలుపు చేయ వచ్చును. ఈ పరిపాదసంఘర్షణ మనం కోరుకున్నదీ కాదు మనం ప్రారంభించనూ లేదు అంతర్జాతీయ న్యాయమార్గాలను భద్రతామండలి చిత్తశుద్ధితో మన్నించి, కాశ్మీర్ మనదేనని ప్రకటించి పాకిస్తాన్‌ను దారికి తీసుకురాగల్గినవాడు శాంతి పర్వుడు తుంది. అంతవరకూ మన కర్తవ్యాన్ని నిర్వహించి దేశంకోసం త్యాగం చేయక తప్పదు.

రష్యా నాయకులతో చర్చలకు జనరల్ నెవిన్ మాస్కో పర్యటన

మాస్కో సెప్టెంబర్ 16 (ఎపి) బర్మా విప్లవ మండలి అధ్యక్షుడు జనరల్ నెవిన్ (శ్రీమతి మూర్తి సంబంధపదవి స్వీకారం చేసిన తరువాత మాస్కోకు తొలి అధికార పర్యటనకై నిన్నటి రోజున ఇక్కడికి చేరారు.

బర్మా విప్లవమండలి అధ్యక్షుడు సోవియట్ నాయకులతో వారంరోజులపాటు జరిపే చర్చలలో వియత్నాం, ఇండియా, ఆసియాలోని ఇతర విదేశాంశాలు ప్రాధాన్యం వహిస్తాయి

మహబూబ్ నగర్‌లో పౌర రక్షణ కమిటి సన్నాహాలు

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 16

శాంతి దురాక్రమణను ప్రతిఘటించడానికి, దేశభక్తి పూరితులైన మన జనాలను పోరాటంలో ధైర్యసాహసాలతో విజయ పరంపరలతో పురోగమిస్తున్నారు ఈ క్లిష్ట పరిస్థితిలో దేశ వాసులు యావద్భారత సమైక్యతతో దేశ రక్షణ కృషిలో పాల్గొనడానికి మన జనాల నిరోయారం రక్షణానంయాలు ఉధృతంగా విశాఖపట్నం జిల్లాలో స్థానిక కలెక్టరు పరిస్థితి అర్థంచేసుకుని పౌరరక్షణ కమిటి చైర్మన్ రెడ్డి-సన్ పిల్లపిల్లి పురస్కరించుకొని 14655 రూపాయలు సమకూర్చి ఇంకిటి రోజున 27 మంది సభ్యులతో ఏర్పాటు చేసిన పౌరరక్షణ కమిటి చైర్మన్ రూపాన్ని సమీపించి కార్యక్రమాలు చేపట్టారు

పత్రికలు విశాఖపట్నం జిల్లాలో (శ్రీ రెడ్డి-సన్ పిల్లపిల్లి పురస్కరించుకొని 14655 రూపాయలు సమకూర్చి ఇంకిటి రోజున 27 మంది సభ్యులతో ఏర్పాటు చేసిన పౌరరక్షణ కమిటి చైర్మన్ రూపాన్ని సమీపించి కార్యక్రమాలు చేపట్టారు

పత్రికలు విశాఖపట్నం జిల్లాలో (శ్రీ రెడ్డి-సన్ పిల్లపిల్లి పురస్కరించుకొని 14655 రూపాయలు సమకూర్చి ఇంకిటి రోజున 27 మంది సభ్యులతో ఏర్పాటు చేసిన పౌరరక్షణ కమిటి చైర్మన్ రూపాన్ని సమీపించి కార్యక్రమాలు చేపట్టారు

హైదరాబాద్‌లో రేజర్ బ్లేడ్ల ఫ్యాక్టరీకి లైసెన్సు మంజూరు

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16

హైదరాబాద్‌లోని పైప్రదేశం పారిశ్రామిక సంస్థ బహద్దూర్‌గఢ్‌లోని పారిశ్రామిక ఫ్యాక్టరీలో పెఫ్లి రేజర్ బ్లేడులను భారీయెత్తున నిర్మాణంచేస్తుంది.

ఇండో-స్విస్ జాయింట్ వెంచర్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇస్తూ లైసెన్సు మంజూరుచేసినట్టు ఇక్కడ అధికారవర్గాలవల్ల తెలుస్తోంది

ఈ ఫ్యాక్టరీ విస్తరణ కృషి పూర్తి యైన తరువాత ఏటా 25 కోట్ల బ్లేడ్లు ఉత్పత్తిచేయడానికి లైసెన్సు ఇవ్వబడింది.

రాజకీయ పర్యావలోకనం

కిలేరిగి వాత : పాక్ దుశ్చర్యకు మన జవాబు

భారత సైన్యాలు భారత-పశ్చిమ పాకిస్తాన్ సరిహద్దును అతిక్రమించి లాహోర్ లోకి కార్నర్-పింరు రంగంలోకి చొరబడి దురాక్రమణ ప్రారంభించాయని, తాము మాత్రం ఏదోషమెరుగని అమాయకులమనుకుంటూ, ప్రపంచాన్ని నమ్మించడానికి పాకిస్తాన్ ప్రచారం ప్రారంభించింది. అయితే, ఇప్పటికైనా అయూబ్ ఖాన్, ఆయన జోకులు కుంచార్లు కొన్ని రోజులుగా చెప్తున్న వగైరాలాలు. పాకిస్తాన్ యొక్క పై ఆరోపణకు సరిగా విరుద్ధంగా వున్నాయి. భారతదేశం పాకిస్తాన్ పై దండయాత్ర చేసినదని పీల్చు మార్షల్ అయూబ్ అంటున్నాడు. భారత సైన్యాలకు గుణపాఠం చెప్పి తప్పిన్నీ గుర్తించుకోవాలని అయూబ్ ఖాన్ తన సైన్యాలకు ఉత్తర్వులిచ్చారు తను మాపాని జాముపుంటూ, శాంతి సుఖాలతో కాలక్షేపం చేస్తున్న అమాయకమైన ఒక చిన్న దేశంపై, శక్తివంతమైన పొరుగుదేశం విరుచుకు పడినదని పాక్ విదేశాంగ మంత్రి భుట్టో కురోక సైపు మంత్రి ప్రకటించి లేదనీ పాడు. భారత దేశంపై తాము చేస్తున్న యీ ప్రచారాలలో ఒక చారి కొత్తదేశికి ఏ మాత్రం పొంతన లేదనీ పరస్పర విరుద్ధంగా వున్నాయన్న వగ్గవత్యం పాకిస్తాన్ పాలకులకు తెలియదు కాబోలు. అబద్ధాలు ఎన్నాళ్ళో పని చేయవు. నిజం బయటపడకా తప్పదు.

భారతదేశ శాంతిముముత్వం

భారత ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి యు సైన్ పెండ్ సమ్ ప్రధానకార్యదర్శిఉథాంట్ తో యిలా అన్నారు "భారతదేశం శాంతి ప్రియదేశం శాంతి సమాన్ని అర్థిక పురోభివృద్ధి మార్గాన్ని విడనాడి సైనిక సంసిద్ధతకు ప్రాధాన్యతనిచ్చి దురాక్రమణలకు పాల్పడడం భారతదేశానికి పరిపాటీకాదు యిష్టం లేదు అది మా శ్రేయస్సుకూ సంబంధించిన దాని పాకిస్తాన్ కెలాంటి పాయుధ దుండగీండ్రను యుద్ధ విరమణ రేఖ యివతలకు పంపి విషమ పరిస్థితి తల్పంచడంలో, అశ్చరకణమిటి. దేనికీ మార్గం లేదు. అందుకనివరమైన నిజాయితీ చర్యలను మేము తీసుకోక తప్పలేదు అ తప్పనిసరి చర్యలను తీసుకోవడంతో ఈ దుండగీండ్ల కెదుర యిక్కడుండు లేకుండా కట్టుబట్టలుచేయడానికి యుద్ధ విరమణ రేఖను దాటవలసివచ్చింది ఇది మాకు అత్యంత ముఖ్యం అవసరం కూడ

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రకటనలో, రెండు అంశాలు స్పష్టమైనాయి భారతదేశం శాంతి విధానానికి ద్వారంగా కట్టుబడి వున్నదన్నది. ఒకటి పాకిస్తాన్ కల్పించిన యీ కొత్త పరిస్థితి పలితంగా భారతదేశ ప్రాదేశిక సమగ్రతను సంరక్షించుకోడానికి అవసరమైన తర్వాత తీసుకోక భారత దేశానికి వేరు మార్గం లేదు. రెండవ అంశం పాకిస్తాన్ యీ ప్రచారాలలో ఒక చారి కొత్తదనానికి ఏ మాత్రం పొంతన లేదనీ పరస్పర విరుద్ధంగా వున్నాయన్న వగ్గవత్యం పాకిస్తాన్ పాలకులకు తెలియదు కాబోలు. అబద్ధాలు ఎన్నాళ్ళో పని చేయవు. నిజం బయటపడకా తప్పదు.

భారతదేశ శాంతిముముత్వం

భారత ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి యు సైన్ పెండ్ సమ్ ప్రధానకార్యదర్శిఉథాంట్ తో యిలా అన్నారు "భారతదేశం శాంతి ప్రియదేశం శాంతి సమాన్ని అర్థిక పురోభివృద్ధి మార్గాన్ని విడనాడి సైనిక సంసిద్ధతకు ప్రాధాన్యతనిచ్చి దురాక్రమణలకు పాల్పడడం భారతదేశానికి పరిపాటీకాదు యిష్టం లేదు. అది మా శ్రేయస్సుకూ సంబంధించిన దాని పాకిస్తాన్ కెలాంటి పాయుధ దుండగీండ్రను యుద్ధ విరమణ రేఖ యివతలకు పంపి విషమ పరిస్థితి తల్పంచడంలో, అశ్చరకణమిటి. దేనికీ మార్గం లేదు. అందుకనివరమైన నిజాయితీ చర్యలను మేము తీసుకోక తప్పలేదు అ తప్పనిసరి చర్యలను తీసుకోవడంతో ఈ దుండగీండ్ల కెదుర యిక్కడుండు లేకుండా కట్టుబట్టలుచేయడానికి యుద్ధ విరమణ రేఖను దాటవలసివచ్చింది ఇది మాకు అత్యంత ముఖ్యం అవసరం కూడ

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రకటనలో, రెండు అంశాలు స్పష్టమైనాయి భారతదేశం శాంతి విధానానికి ద్వారంగా కట్టుబడి వున్నదన్నది. ఒకటి పాకిస్తాన్ కల్పించిన యీ కొత్త పరిస్థితి పలితంగా భారతదేశ ప్రాదేశిక సమగ్రతను సంరక్షించుకోడానికి అవసరమైన తర్వాత తీసుకోక భారత దేశానికి వేరు మార్గం లేదు. రెండవ అంశం పాకిస్తాన్ యీ ప్రచారాలలో ఒక చారి కొత్తదనానికి ఏ మాత్రం పొంతన లేదనీ పరస్పర విరుద్ధంగా వున్నాయన్న వగ్గవత్యం పాకిస్తాన్ పాలకులకు తెలియదు కాబోలు. అబద్ధాలు ఎన్నాళ్ళో పని చేయవు. నిజం బయటపడకా తప్పదు.

పాకిస్తానీ తంత్రాలు

పై పేర్కొన్న పరిణామాలన్నింటి భాగ్య గా పరిశీలిస్తే, పోరాటాన్ని విస్తరిం చేయడానికి ముందుగా చారికీసిందే పాకిస్తానేనని స్పష్టమౌతున్నది. భారీయెత్తున పాయుధ దుండగీండ్రను పంపి, యుద్ధవిరమణరేఖను అతిక్రమించినది పాకిస్తాన్. పాయుధ దుండగీండ్రుతమకుతమిత్రులనెత్తు భారన్న అశలు అడియాసలుకాగానే యుద్ధ విరమణ రేఖలోపాటు యూపాలి అంతర్జాతీయ సరిహద్దును కూడ అతిక్రమించి పాకిస్తాన్ భారీయెత్తున దాడులు ప్రారంభించింది ఇంతటితో ఆగలేదు పోరాట ప్రాంతానికి చాలా దూరంలో వున్న భారత సైనిక స్థావరాలపై బాంబులు కురిపించడానికి పాకిస్తాన్ విమానదాడులను ప్రారంభించి పోరాట ప్రాంతాన్ని విస్తరించి వేసింది.

కెదిరిచుపుతో కళ్ళుకి కాలు దువ్వడంతో, పాకిస్తాన్ యుద్ధ జాతాపరదాన్ని పృష్ఠించదలిస్తే దీనికి భారతదేశం సమాధానం ఎలా ఉండేదీ ముందుగా పాకిస్తాన్‌కు హెచ్చరించడం జరగలేదని కూడా అనటానికి వీలులేదు. ఎందుకంటే ఏప్రిల్ 28వ తేదీన కచ్ సరిహద్దులో యా స్థితి తారుమారు చేయాలన్న దురుద్దేశంతో పాకిపాక్ అప్పటివరకు యుద్ధం లేకుండా ప్రశాంతంగా వున్న ఆ సరిహద్దుపై భారీయెత్తు దురాక్రమణ జరపటానికి పూనుకున్నప్పుడే ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి, భారత పాకిస్తాన్ కేబినెట్ లో అటో ఇటో తేలిపోవుటకే మట్టాడకొచ్చి సలహాయిచ్చారు "బుద్ధిమాంద్యగించి హేతుబాదబద్ధులై న్యాయాన్యాయ విచక్షణతో, శాంతి పూరుస్యాలతో విశాద పరిష్కారానికి మొగ్గిపోవటానికి వీలుంది.

అయితే పాకిస్తాన్ రేడియో ఈ వార్తలు తెలియనివిలేవు. పైనికులలో దిగజారుతున్న ధైర్యస్థయిర్యాలు లేవదీసి నిలబెట్టాలని పాకిస్తాన్ రేడియో ఉద్దేశపూర్వకంగానే ఈ అబద్ధాలు ప్రచారం చేస్తున్నది

ఇమ్మన్ శ్రీనగర్ మధ్యమన్నదైన్ మూర్ధాన్ని విద్రోహులు ధ్వంసంచేశారని పాకిస్తాన్ రేడియో ఇటీవల ప్రచారం చేసింది. ఈ వార్తలు పిల్లవాళ్ళకైనా నమ్మశక్యంగా లేవు. ఎందుకంటే ఎక్కడో కొట్టి ఎక్కడో తగిలినట్టు ఎక్కడో ఎక్కడ ఎక్కడ ఎక్కడ

మన నౌకాదళానికి ఆయుధ సరఫరా

"కొందరు" అంగీకరించినట్లు లోక్‌సభలో ఆర్థికమంత్రి టి. టి. కె. ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 (యు ఎన్ ఐ). మన నౌకాదళం కోసం ఆయుధాలు సామగ్రులను కొనుగోలు చేయడానికి కొందరితో చర్చలు జరుగుతున్నవని ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు లోక్‌సభలో వెల్లడించారు.

ఇతర వివరాలు వెల్లడించడానికి ఆర్థిక మంత్రి నిరాకరించారు.

సర్తమాన సంవత్సరానికిగాను కొన్ని కొలంపులకు అధికారం ఇస్తూ అప్రోప్రియేషన్ బిల్లుపై మాట్లాడినప్పుడు శ్రీ కృష్ణమాచారి పై విషయాలు తెలియజేశారు.

సహాయం చేయడానికి కొందరు సంసిద్ధత తెలియజేశారని ఆయన ఈ విషయాలను తాము బాహాటంగా చర్చించ జాలవని శ్రీ కృష్ణమాచారి ప్రకటించారు

రక్షణ శాఖకి హెచ్చు మొత్తాలను అప్పగించ తేపట్టు పొదుపునకు చర్యలు గైకొనాలని ఆచార్య రంగా ప్రస్తావించిన మాటకు సమాధానం ప్రస్తావించి మాటికి పదివంతులు ఖర్చు తగ్గించుకునే అవకాశం ఉన్నదేమో పరిశీలించవలసిందిగా వివిధ శాఖలను తాను ఇదివరకే కోరినట్టు ఆయన తెలియజేశారు

పర్సిసుకు ఇండియా రిపైరు, కాదలచుకున్న వారికి ప్రోత్సాహం కల్పించే చర్యలను యోచిస్తున్నట్టు మంత్రి తెలిపారు ముందుగా ఎవరైనా రిపైరు కాదలచుకుంటే అంతవరకున్న పర్సిసుకు మరో ఐదు సంవత్సరాలు కలిపి పెన్షన్ మొదలైన తెక్కలు చూడడం ఇటువంటి ప్రోత్సాహకర్యలలో ఒకటని ఆయన విశదం చేశారు.

వ్రాపొజెక్టును కొనుగోలు చేయడానికి వీలుఅవుతుందో పరిశీలించి కొన్నింటికి కొనుగోలు చేయాలని యోచిస్తున్నట్టు కూడా ఆర్థికమంత్రి తెలియజేశారు.

25 లక్షల రూపాయలకు మించిన వ్యయం జరిగే ప్రతి ప్రాజెక్టు పనుగురించి తనకు తెలియజేయవలసిందిగా అధికారులను శ్రీ కృష్ణమాచారి వెల్లడించారు.

పాకిస్తాన్‌కు సందుగుండు రవాణా: పశ్చిమజర్మనీ త్రిప్పివేత

బోన్, సెప్టెంబర్ 16 (రాయిటర్). పాకిస్తాన్‌కు రవాణా చేయడానికి గాను ఫ్రాంక్‌ఫర్టుకు తిమకు వెడుతున్న సందుగుండు సామగ్రిని పశ్చిమజర్మనీ అధికారులు అటకాయించారని డెయ్యార్క్ మిప్పిగ్ ఏజెంటు ఒకరు నేడిక్కడ తెలియజేశారు.

ఈ సందుగుండు సామగ్రి తెలిసికంగ ఆయుధాలకు ఉపయోగించ తగినది. 7 లక్షల రౌండ్లకు సరిపడిన సందుగుండు సామగ్రిని లారీలో ఫ్రాంక్‌ఫర్టుకు తిమకు వెడుతుండగా పశ్చిమ జర్మనీ అధికారులు ఆ లారీ స్వీడన్ వెనక్కి పంపారు సందుగుండు సామగ్రి పాకిస్తాన్‌కు రవాణా కావాలని సంకల్పం స్వీడన్‌లోని ఆర్మోపారు ఫ్యాక్టరీ ఈ సందుగుండు సామగ్రిని సరఫరా చేసింది. 7 లక్షల రౌండ్లకు సరిపడిన సందుగుండు సామగ్రిని లారీలో ఫ్రాంక్‌ఫర్టుకు తిమకు వెడుతుండగా పశ్చిమ జర్మనీ అధికారులు ఆ లారీ స్వీడన్‌కు తిరిగిపోయింది.

జపాన్‌లోని భారత దౌత్యకార్యాలయం వద్ద ప్రదర్శనలకు యత్నం

టోక్యో, సెప్టెంబర్ 16 (పి. టి. ఐ). ఇక్కడ భారత రాయబార కార్యాలయం వద్ద సుమారు వందమంది పాకిస్తానీ విద్యార్థులు ఇండోనేసియా విద్యార్థులు ప్రదర్శనలు జరిపడానికి ప్రయత్నించారు

రాయబార కార్యాలయంచుట్టూ జపాన్ పోలీసులు రక్షణవలయాన్ని ఏర్పాటు చేసారు

ప్రదర్శకులలో అధిక సంఖ్యాకులు ఇండోనేసియన్ పోలీసులు ప్రదర్శకులను రాయబార కార్యాలయం వద్దకు రానివ్వకపోవడంవల్ల వీధులలోనే ప్రదర్శనలు ఊరేగింపు జరిగాయి

కొన్ని కార్లు ఈ ప్రదర్శకులను ఎక్కించుకొని మొదట ఇండోనేసియా రాయబార కార్యాలయానికి, తర్వాత పాకిస్తాన్ రాయబార కార్యాలయానికి తిమకు వెళ్ళాయి.

హైదరాబాద్ యువజన పౌర రక్షణ సమితి

హైదరాబాద్, సెప్టెంబర్, 16 (ఎస్. ఎస్. ఎస్). జంటనగరాలలోని దాదాపు 8 యువజన సంస్థ ప్రతినిధులు నేడు ఇక్కడ సమావేశమై హైదరాబాద్ యువజన పౌర రక్షణ సమితిని ఏర్పాటు చేయటానికి తీర్మానించారు ఈ సమితి సంఘటితమైన కార్యక్రమంగా ముఖ్యమంత్రి శ్రీ కామ బ్రహ్మానందరెడ్డిని ఉండమని విజ్ఞప్తి చేసారు సమితి కార్య నిర్వాహక వర్గ అధ్యక్షులుగా ఉండవలసిందిగా వారాయణ కరణ రెడ్డిని కోరారు

శ్రీ వి. సి. పాండ్యా ఆర్గనైజింగ్ కార్యదర్శిగాను, శ్రీ బి. కిషన్‌రు కార్యదర్శిగాను ఈ సమావేశంలో ఎన్నుకొన్నారు.

వంటకు, దీపాలకే కిరోసిన్ వాడకం

ఇతర విధాలుగా ఉపయోగించడం నేరమని కేంద్ర ప్రభుత్వం స్పష్టీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13 (పి టి ఐ). వంటకు దీపాలకుతప్ప మరే విధంగాను, దేనికీగాను, కిరోసిన్ చమురును ఉపయోగిస్తే, దేశరక్షణ నిబంధనల క్రింద అది నేరమవుతుంది అ నేరానికి శిక్ష సంవత్సరాలు కఠిన శిక్ష, జుర్మానా విధించవచ్చు.

ఈ విషయం కేంద్ర ప్రభుత్వం నేడు ప్రకటిస్తూ ఈ నిబంధనలను సక్రమంగా అందరూ పాటించేటట్టు చూడమని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది

ఇటీవల అనేక మంది మోటారు వాహనాలకు కిరోసిన్ చమురు కలపని డీజిల్ చమురు వాడుతున్నట్టు కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చాయి అలాచేసే మోటారు వాహనాలు కూడా త్వరగా చెడిపోతాయి అందుకని ప్రభుత్వం ఈ ఉత్తరువులు జారీ చేసింది

మలేసియాకు అమెరికా సేనలు రాకూడదని సింగపూర్ హెచ్చరిక

న్యూయార్క్, సెప్టెంబర్, 16 (రాయిటర్). మలేసియాలోకి అమెరికా బలాలను తీసుకురావడానికి కౌలాలంపూర్ ప్రభుత్వం యత్నిస్తే సింగపూర్ లో ప్రాదేశిక ఏర్పాటు చేయకోవలసినదిగా రహ్మాను కోరేవిషయాన్ని కూడా పరిశీలించగలమని సింగపూర్ ప్రధాని లీ కువాన్ యు అన్నట్టు న్యూయార్క్ టైమ్స్ ఒక వార్త ప్రచురించింది

విమాన ప్రమాదంలో దక్షిణ వియత్నామ్ మంత్రి మరణం

సైగాన్, సెప్టెంబర్ 16 (రాయిటర్). వియత్నామ్ ప్రయాణికుల విమానం మొకటి నేడు కూలి ప్రేలిపోయినందున 89 మంది మరణించారు చనిపోయిన వారిలో 8 మంది స్త్రీలు 18 మంది చిన్న పిల్లలు, 1 చంటిబిడ్డ ఉన్నారు. ఈ విమాన ప్రమాదంలో ఒక అమెరికా యుద్ధ పత్రికా రచయిత, ఒక వియత్నాం ప్రభుత్వమంత్రి కూడా మరణించారు. విమానంలో ఉన్న 40 మందికి గాను ఒక్కరు మాత్రం ప్రాణాలతో బయటపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

'కామన్వెల్త్ ఆర్థిక మంత్రుల సమావేశానికి ఇండియా హాజరుకాదు'

కింగ్‌స్టన్, సెప్టెంబర్ 16 (రాయిటర్). కామన్వెల్త్ ఆర్థికమంత్రుల సమావేశంలో ఇండియా పాల్గొనదు సమావేశం జమైకాలో వచ్చే భారం జరగవలసి ఉంది

సింగపూర్‌కు మలేసియా హెచ్చరిక

కౌలాలంపూర్, సెప్టెంబర్ 16 (రాయిటర్). తమ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలుగకోనరాదని మలేసియా ప్రభుత్వం నేడు సింగపూర్‌ను హెచ్చరించింది.

ప్రభుత్వ వ్యయం తగ్గింపు చర్యలు

ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి సూచనలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 16

అత్యవసర పరిస్థితి దీర్ఘకాలం కొనసాగవలసి వస్తుంది కనుక ప్రభుత్వ వ్యయం పెరగకుండా చూడవలసిన అవసరం మేరకైనా పొదుపు చేయడం అవసరమని ఇక్కడ జరిగిన ప్రభుత్వ శాఖల కార్యదర్శులు జిల్లా కలెక్టర్లు పోలీసు సూపరింటెండెంటులు సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ కామ బ్రహ్మానందరెడ్డి అన్నారు. పొదుపు పరిస్థితిని అలవర్చుకోవలసిందని ఖర్చులు తగ్గించుకోవలసిందని పరిపాలనా వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించవలసిందని ఆయన మంత్రివర్గ సభ్యులకు అధికారులకు విజ్ఞప్తి చేశారు. పెట్రోలు సిగరెట్లు కిరోసిన్ విద్యుచ్ఛక్తి మొదలైన వాటి వాడకాన్ని అందరూ తగ్గించుకోవాలని ముఖ్యమంత్రి సమావేశాలలో పొదుపు పరిపాలనాన్ని పాటించి దానికి ఖర్చులు తగ్గించుకొనడంలో మంత్రులు ఇతరులకు మార్గదర్శులు కావాలన్నారాయన. మంత్రులు ఉన్నతాధికారులు తమవద్దనున్న ప్రత్యేక సిబ్బందిలో కొంతమందిని వెనుకకు పంపాలని ఆయన సలహా యిచ్చారు. అత్యవసర పరిస్థితి దృష్టిలో పెట్టుకొని శాఖలలో అవసరానికి మించివున్న మిగులు ఉద్యోగులను తొలగించవలసిందని ఆయన ప్రభుత్వశాఖల అధిపతులను కోరారు. పతుర్థ పంచవర్ష ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలో పరిపాలనా వ్యవహారాల నిర్వాహక సిబ్బంది సంఖ్య పెరగకుండా వుండేటట్టు చూడవలసిందని ప్రభుత్వ అధికారులకు మాచించారు

ప్రభుత్వశాఖల రైతందిన కార్యకలాపాలలో ఎదురయ్యే మందకొడితనాన్ని తొలగించడానికి అనిచురుకుగా కొనసాగడానికి వలసిన చర్యలు గైకొనవలసిందని ముఖ్యమంత్రి శ్రీ కామ బ్రహ్మానందరెడ్డి శాఖాధిపతులకు సలహా యిచ్చారు.

సమావేశాల నిమిత్తం ఇక్కడికి రావలసిందని జిల్లాకలెక్టరు సౌకర్యమైనంత వరకు అహ్వానించకుండా వుండాలని ఆయన ప్రభుత్వ ఉన్నతాధికారులకు చెప్పారు.

తుదివరకు శత్రువుతో పోరాటానికి జాతి దృఢసంకల్పం

పార్లమెంటు ఉభయసభలలో వివిధపార్టీల ప్రతినిధుల ఏకాభిప్రాయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 యు యన్ ఐ. దేశ స్వాతంత్ర్యాన్ని పాదేశిక సమగ్రతను కాపాడుకోవడానికి ఎంతటి త్యాగానికైనా సిద్ధమేనని ప్రధాని శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి నేడు ప్రకటనను నేడు లోక్‌సభలో అన్ని పార్టీలవారు సైద్ధాంతిక విభేదాలను విడనాడి జాతీయ సమైక్యతకు విదర్శనంగా ఏకగ్రీవంగా బలపరచారు.

ప్రధాని ప్రకటనకు సభలో అన్ని వర్గాలవారు విగ్గరగా కరతాళ ధ్వనులు చేశారు.

ప్రధాని ప్రకటన పోరాటాన్ని సూచిస్తున్నదని. దేశ ప్రజల దృఢ సంకల్పం ఈ ప్రకటనలో ప్రతిధ్వనిస్తున్నదని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ యస్ టి రంగా ప్రశంసించారు ఇండియా వాదాన్ని బహుజాతిసమితి ప్రధాన కార్యదర్శి యావత్ ప్రధానికి ప్రధాని సహోదాత్తంగా విశదపరచారు పోరాట విరమణ ప్రతిపాదనను అంగీకరించడానికి సంసిద్ధత వెలిబుచ్చడం ద్వారా నిజంగా దురాక్రమణకు ఉసిగొల్పుతున్నది ఎవరో యావత్ ప్రపంచానికి ఆయన తెలియజేశారని శ్రీ రంగా కొనియాడారు.

ప్రధాని శాస్త్రి చెప్పిన విషయంలో దేశప్రజలు యావన్మంది పరిపూర్ణ విశ్వాసం కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ హిరేన్ ముఖర్జీ చెప్పారు. శాంతి ప్రతిపాదనలను పాకిస్తాన్ అలవాటుచొప్పున తోసిపుచ్చిన ఫలితంగా శాంతి స్థాపనకు ఇండియా సంసిద్ధతను ప్రపంచ దేశాలలో ప్రచారం చేయడానికి గట్టి చర్యలు అవసరమని శ్రీ ముఖర్జీ చెప్పారు మన పైన్యాల విజయాల పట్ల దేశ ప్రజలందరు గర్విస్తున్నారని చెబుతూ పార్లమెంటు పక్షాల ప్రతినిధి వర్గాన్ని అమృతసర్, తదితర ప్రదేశాలకు పంపాలని శ్రీ ముఖర్జీ సూచించారు

విజయం పొందేవరకు శత్రువుతో పోరాటం కొనసాగించాలన్న దేశ ప్రజల ఏకాభిప్రాయాన్ని ప్రధాని తమ ప్రకటనలో వెలువరచారని పి యస్ పి నాయకుడు శ్రీ యస్ ఎస్. ద్వివేది అన్నారు

పాకిస్తాన్ దురాక్రమణదారుగా వ్యవహరించడానికి ఇంతవరకు వహించిన దేశాలు శాంతి స్థాపనకు అవరోధం కల్పిస్తున్న దెవరో ఇప్పుడుగుర్తించాలని శ్రీ ద్వివేది అన్నారు.

రాజ్యసభలో హర్షధ్వానాలు

రాజ్యసభలో ప్రధాని శాస్త్రి ప్రకటన చేసినప్పుడు సభలోని అన్ని వర్గాల వారు మదీర్ఘంగా హర్షధ్వానాలు చేశారు.

పోరాటవిరమణకు పాకిస్తాన్ సూచించిన మరతులలో ఒక్కటి కూడా ఇండియాకు ఆమోదయోగ్యం కాదని శ్రీ శాస్త్రి చెప్పినప్పుడు సభ్యుల కరతాళధ్వనులతో సభ మారుమోగింది

శ్రీ శాస్త్రి ప్రకటన చేసిన అనంతరం, కాంగ్రెస్ సభ్యుడొకరు లేచిమాట్లాడుతూ లోక్‌సభలోని వివిధ పక్షాల ప్రతినిధులు ప్రధాని ప్రకటనకు మద్దతు తెలిపారని సూచించారు వివిధపార్టీల నాయకులు తమ ఆమోదం తెలిపినట్టు భావిస్తున్నామని శ్రీ శాస్త్రి అన్నారు

దక్షిణ వియత్నామ్‌లో అమెరికా సైనికులు

సైగాన్, సెప్టెంబర్ 16 (ఎ ఎఫ్ పి). దక్షిణ వియత్నామ్‌కు నేడు మరో 1600 మంది అమెరికన్ సైనికులు రావడంతో దేశంలోని అమెరికా సైనికుల సంఖ్య 180 వేలకు పెరిగింది

ఉథాంట్ లండన్ చేరిక

లండన్, సెప్టెంబర్ 16 విశ్వరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ న్యూఢిల్లీ నుండి న్యూయార్క్ వెడుతూ నేడిక్కడకు వచ్చారు.

ప్రభుత్వ వైఖరికి పార్టీ మద్దతు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 (పి టి ఐ). పోరాటం విరమించమని సమితి కార్యదర్శి చేసిన విజ్ఞప్తి విషయంలో ప్రభుత్వం అనుసరించిన వైఖరిని నేటి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ విధి విధానాల వ్యవహారాల స్థాయీసంఘ సమావేశంలో పలువురు సమర్థించారు

ప్రభుత్వం అనుసరించిన విధానాన్ని సమావేశం బలపరిచింది.

విదేశాంగ మంత్రి స్వరణ్ సింగ్ సహాయ మంత్రి శ్రీమతి లక్ష్మీకాంత్ ఉపమంత్రి శ్రీ దినేశ్ సింగ్ సమావేశానికి హాజరైనారు

వైమానిక సేనాని అగ్రశ్రేణి స్థావరాల సందర్శన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 పి టి ఐ. వైమానికదళ ముఖ్యసేనాని ఎయిర్ మార్షల్ అర్జున్ సింగ్ నేడువిమానంలో అగ్రశ్రేణి విమానకేంద్రాలను సందర్శించారు విమాన స్థావరాలకి సంబంధించిన వివిధ ప్రదేశాలను ఆయన తనిఖీ చేసారు

ప్రశంసనీయమైన కృషి చేసినందుకు సిబ్బందిని ఎయిర్ మార్షల్ అర్జున్ సింగ్ అభినందించారు ఆయన నేటి మధ్యాహ్నమే ఢిల్లీకి తిరిగి వచ్చారు

పాక్ దురాక్రమణపై జమ్మూ కాశ్మీర్ శాసన సభల నిరసన

శ్రీనగర్, సెప్టెంబర్ 16 పి టి ఐ. జమ్మూ కాశ్మీర్ శాసనసభ శాసన మండలి ఉభయసభలు గత ఆరువారాలుగా ఇండియా భూభాగంమీద పాకిస్తాన్ చేస్తున్న అక్రమ దురాక్రమణను ఖండిస్తూ కాశ్మీర్ ప్రజల నిరసనను తెలియజేస్తూ తీర్మానాలు ఆమోదించాయి ముఖ్యమంత్రి శ్రీ బి ఎం సాదిక్ తీర్మానాన్ని ప్రతిపాదించారు అతర్వాత ఉభయ సభలను నిరవధికంగా వాయిదా వేసారు.

మరో రెండు కంపెనీల రిజిస్ట్రేషన్

హైదరాబాద్, సెప్టెంబర్ 16 ఈనెల ఆగస్టునెలలో ఆంధ్రప్రదేశ్‌లో రెండు ప్రైవేట్ కంపెనీలు రిజిస్టరయినాయి. వీటికి అనుమతించిన మొత్తం మూలధనం రూ 20,00,000 "రాయలసీమ బ్యాంక్ లిమిటెడ్" అన్న బ్యాంకింగ్ కంపెనీ నమోదయినట్టు రిజిస్ట్రార్ నుంచి దాని పేరు తొలగించారు. ఒక ప్రైవేట్ కంపెనీ తన పేరును "హరిసియ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్" అని మార్చుకుంది

ఆయా వ్యవహారాల పట్టికలు, జమాఖర్చుల పట్టికలూ దాఖలు చేయనందున ఈ ఆగస్టు నెలలో వ్యాయస్థానంలో రెండు ఫిర్యాదులు దాఖలుచేయటం జరిగింది వాలుగు కంపెనీలపై వారంటు డైరెక్టరు, లేదా లిక్విడేటరు పై వారంటు పట్టబడిన కేసులలో న్యాయస్థానం తీర్పు ఇచ్చింది ఈ కేసులలో మొత్తం రూ 1284 జరిమానా విధించడం జరిగింది.

పట్టుబడిన పాక్ టాంక్ ఢిల్లీలో ప్రదర్శన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 పి టి ఐ. పాకిస్తాన్ సైనికులనుండి ఇటీవల మనం స్వాధీనపరచుకున్న అమెరికన్ పాటన్ టాంకులలో ఒకదానిని ప్రజలందరూ చూడటానికిగాను పార్లమెంట్ వీధిలోని ఎల్ ఐ సి భవనాలవద్ద ప్రదర్శిస్తున్నారు ఈటాంకు చెక్కు చెదరకుండా మనకు స్వాధీనమైనది

"సవాలును ఎదుర్కొనండి" అని సందేశం ఇచ్చే ఒక ప్రదర్శనవద్ద దీనిని ఏర్పాటు చేస్తున్నారు

వేలాది ప్రజలు దీని ఈటాంకును చూశారు కొందరు జయజయధ్వానాలు చేసారు మరికొందరు వీరులలో నేతన్నాయత్వంతో నాట్యం చేసారు

"భారతమాతకి జై" అనే నినాదాలు మిన్నంటాయి

ఉద్యోగాన్ని తెలివిజన్ కెమెరాలు చిత్రీకరించాయి

మైసూరులో దసరా సెలవుల రద్దు

బెంగుళూరు, సెప్టెంబర్ 16 యుఎన్ఐ. ప్రస్తుత అత్యవసర పరిస్థితిని దృష్టిలోపెట్టుకొని మైసూరు ప్రభుత్వం ఈ సంవత్సరం దసరా వేడుకలను రద్దుచేసింది

విజయదశమి రోజున మహారాజాను ఊరేగింపుగా తీసుకువెళ్ళే కార్యక్రమం ఈసారి జరగదు పండగలకు నిర్వహించిన అటవీ బోటీలువంటి ఇతర కార్యక్రమాలను కూడా రద్దుచేసారు

బార్మర్ జిల్లాలో పాక్ సైనికుల కాల్పులు

జైపూర్, సెప్టెంబర్ 16 పి టి ఐ. బార్మర్ జిల్లాలోని భాదిన్ ఆర్. ఎస్ పోస్టుపై పాకిస్తాన్ సాయుధ దళాలు గంటకుపైగా కాల్పులు జరిపాయి మెరుపుదాడి సహాలేమి సంభవించలేదు ఎదురు కాల్పుల ఫలితంగా పాకిస్తాన్ సైనికులు పలుగురు మరణించారు.

"పోరాటంలో చైనా ప్రవేశించినా మా పార్టీ వైఖరి మారదు"

అతివాద కమ్యూనిస్టుపార్టీ నాయకుడు సంబూద్రిపాద్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 (పి టి ఐ). దేశ పాలనలో సమగ్రత పరిరక్షణకు సంబంధించి దేశంలోని తక్కిన ప్రజలతో పాటు అతివాద కమ్యూనిస్టుపార్టీ కూడా ఆందోళన చెందుతున్నదని ఇ ఎం ఎస్. నంబూద్రిపాద్ కేంద్ర ప్రభుత్వానికి తెలిపారు

కొన్ని విషయాలపై అతివాద కమ్యూనిస్టుపార్టీ వైఖరిని వివరిస్తూ శ్రీ నంబూద్రిపాద్ కేంద్ర హోంమంత్రి శ్రీ జి ఎల్ నందాకు లేఖ వ్రాసారు. సమీప పోరాటంలో ఒక దేశ దైవా శత్రువు కల్పించుకున్నప్పటికీ రక్షణవ్యవస్థలో ప్రభుత్వాన్ని బలపరచడమనే తమ పార్టీ విధానంలో ఏమాత్రం మార్పు ఉండదని ఆయన తెలియజేశారు.

శ్రీ నంబూద్రిపాద్ నిన్న శ్రీ నందాకు రాసుకొని చర్చలు జరిపారు ప్రస్తుత పోరాటంపట్ల, రక్షణవ్యవస్థపట్ల అతివాద కమ్యూనిస్టు పార్టీ వైఖరిని వివరించారని శ్రీ నందా తెలియజేశారు దానికి సమాధానంగా శ్రీ నంబూద్రిపాద్ ఈ లేఖ వ్రాశారు.

పౌర వాహనాలమీద అమానుషంగా పాక్ 'సేబర్' బాంబులు

సియాల్‌కోటరంగం, సెప్టెంబర్ 16 (పి టి ఐ)

అంతర్జాతీయ యుద్ధ నియమాలకు ఉల్లంఘించి రోడ్లమీద ప్రయాణించే పౌర వాహనాలమీద పాకిస్తాన్ విమానాలు భయంకర దారుణ 'సేబర్' బాంబులను వేస్తున్నాయన్న వార్తలు నేడు ఇక్కడ వ్యవధరించారు

ఈ బాంబులమీద "అమెరికా వైమానికదళ అస్త్ర అమెరికా ప్రభుత్వ ఉత్తరవు నెం ఎస్. వై-128 లాట్ నంబర్లు 28 నుండి 41" అని ముద్రవేసి యున్నది.



కూపర్
డీసెల్ ఇంజన్‌లను



కూపర్స్ డీసెల్ ఇంజన్‌లు పలువిధాలయిన పరిశ్రమ, వ్యవసాయం మరియు పరిశ్రమ సంబంధిత సేవకు అనువైనవి. హారిజంటల్ (సి.ఆర్) మరియు వర్టికల్ (సి.వి) రెండు రకములూ 5-40 హెచ్.పి కలిగి లభించుచున్నవి. రైతులు ఎల్లప్పుడూ కూపర్స్ ఇంజన్‌లనే ఎన్నుకుంటారు. ఎందుచేత. అవి! బలిష్ఠమైనవి, దృఢమైనవి—స్టార్టుచేయుట సులువు మరియు నడుపుట సులభం-లైట్ డీసెల్ ఆయిల్‌తో ఖర్చు తక్కువ—నిరవధిక జీవిత. అంతర్మార్పు చేయబడదగిన భాగములు గలవి - విడిభాగములు సర్వసిద్ధంగా లభించుచున్నవి. మీ హై వైట్ ఫ్రైట్-డ్యూటీ ఇనుము లభగని పోత పోయబడినది ఒక సంవత్సరం గ్యారంటీ.

సి. ఆర్. రకములు రికార్డో రంబడన్ పద్ధతిగలవి గనుక శుద్ధ ఎక్సాస్ట్ పొగను సమకూర్చును.

ఎల్లప్పుడూ హెచ్ డీసెల్ ఇంజన్ అమోదిత వ్యాపారినుండి కొనండి. మీ పనులకు అనుకూలమైన సరియైన ఇంజన్ కంట్రోల్ పరికరం ఎన్నుకొనుటలో అడుగు మీకు తోడ్పడును. నిరక్ష భరలకు విడిభాగములను మీకు అమ్మును. శీఘ్రంగా, సామర్థ్యమైన స్థాపనలో మీకు సహకరించును మరియు అమ్మకానంతరం సర్వీస్ చేయును.

కూపర్ ఇంజనీరింగ్ లిమిటెడ్.

సేల్స్ డివిజన్
డక్కన్ జింఖానా, పూనా-4, మహారాష్ట్ర

పోరాట విరమణ ద్వారా ఉథాంట్‌కు సహకరించాలని ప్రెసిడెంట్ జాన్సన్ విజ్ఞప్తి

అయూబ్ ప్రకటనను పురస్కరించుకొని తిరిగి శాంతి యత్నాలు సాగించే సూచన

వాషింగ్టన్, సెప్టెంబర్ 16 (ఎ.పి.) పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ నుండి అనుకూల సందేశం వచ్చినందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్రెసిడెంట్ జాన్సన్ నిన్న భారత పాకిస్తాన్లకు మళ్ళీ ఒక పాత్రి విజ్ఞప్తి చేస్తూ పోరాట విరమణ సాధించడంలో ఐక్యరాజ్యసమితికి సహకరించాలని కోరారు.

శాంతిస్థాపనకు జాన్సన్ సర్వవిధాలా ప్రయత్నించేటట్లే ఐక్యరాజ్యసమితి కార్యదర్శి ఉథాంట్ తన ప్రయత్నాలను కొనసాగించడానికి సంపూర్ణ సహకారమిస్తూనే దృష్టితోనే ఆయన ఇప్పుడు చేయడం లేదని వైట్ హౌస్ అధికారులన్నారు.

ప్రెసిడెంట్ జాన్సన్ తీవ్ర వైఖరి నవలంబించినట్లయితే సమస్య పరిష్కారం కాగలదని అయూబ్ ఇటీవల వ్యక్తిగత విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు.

లండన్, సెప్టెంబర్ 16 (ఎ.పి.)

భారత-పాకిస్తాన్ మధ్య పోరాట విరమణ సాధించడంలో ఐక్యరాజ్యసమితి కార్యదర్శి విఫలంకావడంతో ఇక శామువెల్ట్ దేశాలు అమెరికా శాంతి సాధనకు కృషి చేయడానికి మార్గమేర్పడినట్లయింది.

మధ్యవర్తిత్వం నెరపి సంధి కుదుర్చడానికి శామువెల్ట్ నాయకులతో ఒక బృందాన్ని పంపడానికి ప్రధాని విల్సన్ ప్రభుత్వం ఒక పథకం తయారు చేసుకొని ఇదివరకే సిద్ధంగా ఉంది.

అమెరికా దౌత్య సాయిలో కృషి

అమెరికా చంద్రలోక యాత్రా పథకం

వాషింగ్టన్, సెప్టెంబరు 16

అమెరికా 1970వాటికి చంద్రలోకానికి మనుషుల్ని పంపి తిరిగి రప్పించాలని తలపెట్టిన అపోలో ప్రాజెక్టుపని సగం పూర్తి అయిందనీ మిగతా పని కూడా చకచకా జరుగుతున్నదని డాక్టర్ వెర్నర్ వాన్ బ్రాన్ మంగళవారం చెప్పారు.

"ఇప్పుడు మేము జరుగుతున్న తీరులోనే కొనసాగితే, అనుకున్న పాంకేతిక సమస్యలేవీ ఉత్పన్నం కాకుండా ఉంటే చంద్రలోకానికి ఈ దశాబ్దం చివరికల్లా మనుషుల్ని పంపాలని అమెరికా పెట్టుకున్న లక్ష్యం నెరవేరుతుంది" అని డాక్టర్ వాన్ బ్రాన్ అన్నారు.

చంద్రలోక యాత్రకు ఉపయోగించే వ్యోమ నౌకకు సంబంధించి పనిచేయవలసిన బ్రహ్మాండమైన లాంచర్ రాకెట్ ను నిర్మిస్తున్న బృందానికి డాక్టర్ బ్రాన్ అధిపత్యం వహిస్తున్నారు అంతర్జాతీయ వ్యోమ విషయాల మహాసభలో ఆయన అపోలో ప్రాజెక్టును గురించిన నివేదికలో ఈ విషయం తెలిపారు.

పత్రికలలో వారంరోజులు జరిగే ఈ మహాసభలో ప్రపంచ ప్రముఖ వ్యోమ శాస్త్రజ్ఞులు రాకెట్ ఇంజనీరు పాల్గొంటున్నారు వీరిలో పోలియట్ పోలెండ్, సోవియట్ యూనియన్ శాస్త్రజ్ఞులు కూడా ఉన్నారు.

అమెరికాలోని హాట్ పోయింట్ లో ఉన్న మార్షల్ స్పేస్ ఫ్లయిట్ సెంటర్ (వ్యోమయాత్రల నిర్వహణ కేంద్రంకి, డాక్టర్ వాన్ బ్రాన్ డైరెక్టరీ ఉన్నారు అపోలో ప్రాజెక్టుగురించిన సవివేదికను చదివి వినిపిస్తూ, ఈ కృషిని వివరిస్తూ అనేక స్లైడ్లు చూపించారు 75 అడుగుల పొడవుగల తోపిడిగా ఉండే ఇంజిన్ గల సాటర్న్ రాకెట్ 45 టన్నుల బరువుగల ముగ్గురు యాత్రికుల అపోలో వ్యోమనౌకను కెనెడి కేంద్రంవద్ద ఈ భూరి వ్యోమనౌక ప్రయోగానికి కావలసిన సౌకర్యాల నిర్మాణాన్ని గురించి ఆయన ఈ స్లైడ్లలో చూపించారు.

ఘనమైనలేకుండా కాటర్న్ రాకెట్ తొలి మొదటి వ్యోమనౌకను 1967లో ప్రయోగిస్తారని చెప్పారాయన.

మనుషులతో మొదటి అపోలో నౌక భూగోళ పరిక్రమణం చేయుంగా ప్రయోగం 1968లో జరుగుతుంది.

"చంద్రలోకానికి మనుషుల్ని పంపే యాత్ర 197 లోగా చేయాలని ఆలోచన" అన్నారాయన.

1965 సంవత్సరం భూతలంమీద జరిగే పరిణామ సంవత్సరం అని అంటూ ఆయన కలాలెప్పారు

"అపోలోకి కావలసిన సౌకర్యాలలో చాలా భాగం పని చేస్తున్నాయి మరొకటి నిర్మాణం పూర్తి కావస్తున్నది సమీకరణాల దశపూర్తయింది దీనిలో కొన్ని ఉపగ్రహాలు ఏర్పాటుచేసి పరిక్షించటం జరుగుతున్నది ఇంకా పరీక్షలు జరుగుతున్నాయి అన్నారాయన

ఈ అపోలో ప్రాజెక్టుకి 2000 కోట్ల డాలర్లు ఖర్చు అవుతుంది అమెరికా ఇంతవరకు ఇంతపెద్ద ఇంజనీరింగు పథకం ఎప్పుడూ తలపెట్టలేదు ఈ ప్రాజెక్టు 1961 లో ప్రెసిడెంటు కెనెడి పాయాములో ప్రారంభమైంది ఇప్పుడు 35,000 మంది శాస్త్రజ్ఞులు, తొలుఇంజనీర్లు కార్మికులు పనిచేస్తున్నారు.

దేశ రక్షణకోసం శౌర్యంతో పోరాడుతున్న జవాన్లకోసం సికిందరాబాద్ రోటరీక్లబ్ సభ్యులు రక్తదానం చేసినప్పటి దృశ్యం.

ఫోటో:- ఇంటర్ నేషనల్ ప్రెస్ ఫోటో

సికిందరాబాద్ రోటరీ క్లబ్ సభ్యుల రక్తదానం

హైదరాబాద్, సెప్టెంబర్ 16

ఈ నెల 14 వ తేదీన జరిగిన రోటరీ క్లబ్ సమావేశంలో స్వచ్ఛంద రక్తదాన సంఘం కార్యదర్శి శ్రీమతి ఎన్ భగవాన్‌దాస్ డాక్టర్ జి. మల్లారావు ప్రసంగించారు ప్రస్తుత క్లిష్ట పరిస్థితిలో రక్తదానం విలువను గూర్చి శ్రీమతి భగవాన్‌దాస్ వివరించారు.

వెస్ట్ హోటల్లో డాక్టర్ తెలూరాజు రక్తదానం సేకరణ కేంద్రాన్ని ప్రారంభించారు శ్రీయుతులు బి కె శేషు దోలన్ జీజాహిందావాలా టి సి పంజిజి కె రెడ్డి ఎ కె ప్రోమోర్యా రక్తదానం చేశారు.

అత్యవసర కాలం పూర్తయ్యే వరకు అల్లా వారం రోజులు విరమించి ఈ పొమ్మును రక్షణనిధికి విరాళంగా ఇవ్వాలని నిర్ణయించారు.

హోమ్‌మంత్రితో సంబూద్రిపాద్ చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13 (యునైటెడ్)

కేంద్ర హోమ్‌మంత్రి శ్రీగుల్జారీలాల్ నందాను అతివాద కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ ఇ ఎం. ఎస్ నంబూద్రిపాద్ నిన్న కలుసుకున్నారు.

రక్షణ కృషికి వివిధ సంస్థల సంసిద్ధత

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (పి టి ఐ)

రక్తదానం చేయాలనే ఆపేక్ష ప్రజలలో అధికంగా కనిపిస్తూందని ఈ ఉత్సాహాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడానికి "మన మనుషులు, ద్రవ్యం, వాహనాలు" మూడు ప్రధానవనరులని పేర్కొంటూ కమ్యూనిస్టుపార్టీ (మితవాది) కార్యదర్శి శ్రీ ఎస్. రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డికి లేఖ వ్రాశారు.

నగరంలోని "బ్లడ్ బ్యాంకు" దయనీయ పరిస్థితులలోనుందని అవసరమైన బాటిళ్ళు లేవని కమ్యూనిస్టు నాయకుడు వివరించారు.

1962వ సంవత్సరంలో రక్తదానం చేయడానికి ప్రజలు ముందడుగు వేసిన నాటి నుండి ఇదే పరిస్థితి కొనసాగుతున్నదని ఆయన వెల్లడించారు.

రిపబ్లికన్ పార్టి

నిర్దేశముగా భారతదేశంపై పాకిస్తాన్ జరిపిన దురాక్రమణను ప్రతిఘటించడానికి భారత ప్రభుత్వం గైకొనే వివిధ చర్యలను సంపూర్ణంగా సమర్థించడానికి రక్షణ కృషికి తోడ్పడడానికి రిపబ్లికన్ పార్టి హామీ ఇస్తూందని పేర్కొంటూ పార్టి కార్యదర్శి శ్రీమతి ఈశ్వరిబాయి నిన్నటి రోజున ఒక ప్రకటన జారీచేశారు.

మందుల వర్తకుల సంఘం

ఆంధ్రప్రదేశ్ మందుల వర్తకుల సంఘం కార్యవర్గ సమావేశంలో మందులను, డ్రెసింగు సామగ్రిని, పిలిచినంత అధిక ప్రమాణంలో విరాళాలు సేకరించి మన జవానుల సహాయార్థం మిలటరి అధికారులకు పంపాలని తీర్మానించారు. రక్తదానం విలువను, దీని అగత్యాన్ని వివరిస్తూ పోస్టర్లు అచ్చువేసి జంటనగరాలలోని ప్రధానమైన ప్రదేశాలలో అంటించి ప్రచారం చేయాలని కూడా నిర్ణయించారు.

యువజన సంఘాలు

హైదరాబాద్‌లోని వివిధ యువజన సంఘాల ప్రతినిధులు ఇక్కడి సమావేశమై హైదరాబాద్ యువజన పౌర రక్షణకమిటిని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. నగరంలోని వివిధ యువజన సంఘాలు నిర్వహించే రక్షణ కార్యక్రమాలను సమన్వయ పరచడమే ఈ కమిటీ ప్రధానోద్దేశం

నగరంలోని వివిధ ప్రాంతాలలో శాంతి సంఘాలు ఏర్పాటుచేయాలని కూడా నిర్ణయించారు. రక్తదానం చేయవలసిన అగత్యాన్ని ప్రజలకు బోధపరచడం, ధరల పెరుగుదలను అరికట్టడానికి ప్రజలకు తోడ్పడం, హోమ్ గార్డ్స్‌లో చేరడానికి యుక్తవయస్కులను ప్రోత్సహించడం, విమానదాడుల సందర్భంలో గైకొనవలసిన రక్షణల గురించి ప్రచారము చేయడంతులను ఖండించడం, మొదలైన కార్యక్రమాలను శాంతి సంఘాలు నిర్వర్తిస్తాయి.

రక్షణకృషికి సెక్కుల సంసిద్ధత

లక్నో, సెప్టెంబర్ 16 (యునైటెడ్)

సిక్కు గురుద్వారాలపై పాకిస్తాన్ బాంబులువేసినందుకు ఉత్తర ప్రదేశ్‌లోని వివిధ సిక్కుసంస్థల ప్రతినిధులు మొన్నటిరోజున తీవ్రంగా నిరసించారు ఇట్టి చర్యలవల్ల, మతసంస్థల పవిత్రతకు యుద్ధంలో అపాతం పర్యుదుతుందని వారు పేర్కొన్నారు.

దేశరక్షణకై సిక్కులు యావన్నాందిఎట్టిత్యాగాలు చేయడానికై సదాసిద్ధులవాలని మొన్నటిరోజున ఇక్కడజరిగిన సమావేశంలో ఉద్బోధించారు వంత్ భదేసింగ్, తీర్మానించారు.

తీర్మానించారు.

ధరలను సేకరించడానికి రక్షణావసరాల నిమిత్తం సిక్కులను సమీకరించడానికి వివిధ పార్టీల ప్రతినిధులతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు.

జిల్లాలలో రక్షణ సన్నాహాలు

హైదరాబాద్ సెప్టెంబర్ 16

జాతీయరక్షణ కృషిలో పాల్గొనడానికి ప్రజలనుసమీకరించాలంతోముందుకు వస్తున్నారు వివిధరాజకీయ పార్టీలకు చెందిన యూనియన్లకు చెందినవారు అనేకమంది సభలుజరిపి పాకిస్తాన్ దురాక్రమణను ఖండిస్తున్నారు శత్రువును తరిమికొట్టడంలో ప్రభుత్వానికి పూర్తిగా సహకరించడానికి అనేక సంస్థలు ముందుకు వచ్చాయి

మున్సిపాలిటీ ఉద్యోగులు ఒకరోజు జీతం జాతీయ రక్షణనిధికి విరాళంగా ఇవ్వాలని నిర్ణయించారు.

మహబూబ్‌నగర్ జిల్లాలోని ఆర్. టి సి డిపో సూపర్ వైజర్ తదితరులు 10 శాతం రక్షణనిధికి విరాళంగా ఇచ్చారు.

విజయవాడలోని టెలిగ్రాఫ్ ట్రాఫిక్ ఉద్యోగులసంఘం పాకిస్తాన్ దురాక్రమణను ఖండిస్తూ, రక్షణనిధికి 400 రూపాయలు విరాళంగా పంపించారు.

రిపబ్లికన్ పార్టీ రాష్ట్రశాఖకార్యదర్శి ఇ వి. చన్నయ్య ఒక ప్రకటన చేస్తూ శత్రువులను తరిమి కొట్టడంలో తమ పార్టీ ప్రభుత్వానికి పూర్తిగా సహకరించగలదని పేర్కొన్నారు యుద్ధంలో సాహసోపేతంగా పోరాడుతున్న మన జవానులను ఆయన ప్రశంసించారు

కోగిపేటలోని యువజనులు ఇటీవల సమావేశమై దేశరక్షణకు ఎన్నిత్యాగాలైనా చేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొంటూ తీర్మానించారు.

భువనగిరిలో ఉన్న మజీ ప్రధాన కిడుకు వయ్యడ కార్డ్ అలీ ప్రతినెలా తనకువచ్చే 30 రూపాయల జీతంలో జాతీయ రక్షణ నిధికి ప్రతినెలా 10 రూపాయలచొప్పున విరాళం ఇవ్వగలనని ప్రకటించారు ప్రజలమండి ఇంతవరకు 600 రూపాయలు విరాళం ప్రోగుచేశారు.

రాజమండ్రిలోని జాలుగవ తరగతి ఉద్యోగులు ఇటీవల సమావేశమై పాకిస్తాన్ దురాక్రమణను ఖండిస్తూ తీర్మానించారు. రక్షణనిధికి 116 రూపాయలు విరాళంగా పంపించారు.

పశ్చిమగోదావరి జిల్లాలోని హైస్కూళ్ళ ప్రధానోపాధ్యాయులు ఇటీవల జాతీయస్థాయిలో సమావేశమై పాక్ దురాక్రమణను ఖండించారు ప్రస్తుత క్లిష్ట పరిస్థితులలో ప్రభుత్వానికి అన్ని విధాలా తోడ్పడగలమని హామీ ఇచ్చారు.

ఏలూరు పౌర రక్షణ సంఘం యీనెల 13 వ తేదీన సమావేశమై నగర పౌర రక్షణ ఏర్పాట్లమగూర్చి చర్చించారు.

గ్రామాధికారుల విరాళం నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (యు. ఎన్. ఐ)

ఆంధ్రప్రదేశ్‌లో రాయలసీమ ప్రాంతానికి చెందిన చాలామంది 6 వేలమంది గ్రామాధికారులు ఒక్కొకరు 10రూపాయలు వంతున జాతీయరక్షణనిధికి విరాళంగా ఇవ్వాలని నిర్ణయించారు.

ఆగస్టు14వ తేదీపూర్వంసమ్మెజరిపిన నుండి గ్రామాధికారులుకూడా రక్షణ కృషికి సంపూర్ణంగా సహకరించ దలచినట్టు ముఖ్యమంత్రికి హామీని ఇచ్చారు

రక్షణనిధికిరాష్ట్రప్రభుత్వ విరాళం

హైదరాబాద్, సెప్టెంబర్ 16

కాశ్మీర్ సంక్షేమనిధికి లక్షరూపాయలు విరాళం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినది

రాష్ట్ర ప్రభుత్వంలోని ఐ ఎ ఎస్. ఐ ఎస్ అధికారులు ఒకరోజు జీతం విరాళంగా ఇవ్వాలని నిర్ణయించారు

తిరుమలతిరుపతి దేవస్థానం బోర్డు రక్షణనిధికి లక్షరూపాయలు విరాళం ఇవ్వాలని నిర్ణయించినది

జవానులకు బొంబాయి ఆర్చిబిషప్ విరాళం

బొంబాయి సెప్టెంబర్ 16 పి.టి.ఐ

బొంబాయి ఆర్చిబిషప్ కార్డినల్ వాలరిస్ గ్రేసియస్ యుద్ధరంగంలో పోరాడుతున్న జవానులకోసం 50 వేల పౌండుల పాలపొడిని 106 వేల పౌండుల గోధుమలను మందులను విరాళంగా యిచ్చారు.

మహారాష్ట్ర పౌరరక్షణ కమిటీకి చెందిన పునరావాసం సౌకర్యాల ఉపసంఘ కార్యాలయంలో ఈ విరాళాన్ని స్వీకరించినట్టు ప్రభుత్వం ప్రకటన తెలిపింది. జవానులకు పెక్కుమందివ్యక్తులు సంస్థలు బాణిజ్యసంస్థలు పంపిణీచేసిన మందులను ఉపసంఘ కార్యాలయం స్వీకరించినట్టు ప్రభుత్వ ప్రకటనలో పేర్కొనబడినది

భద్రాచలంలో రక్షణకృషి ప్రచారం

(ఆంధ్రభూమి విలేకరి)

భద్రాచలం సెప్టెంబర్ 16

ఖమ్మంజిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యాన భద్రాచలం దుమ్ముగూడెం గ్రామాలలో ప్రస్తుతం దేశంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో ముఖ్యంగా ఖమ్మంజిల్లా డాక్యుమెంటరీ ఫిల్ములు ప్రదర్శించబడ్డాయి.

ప్రస్తుతం జరుగుతూయున్న పాకిస్తాన్ దాడులను గూర్చి ప్రజలకు తెలియజేసే కొన్ని యుద్ధ డాక్యుమెంటరీ ఫిల్ముల ద్వారా యుద్ధ ప్రచారం జరుపబడెను.

మహబూబ్‌నగర్ ఆర్. టి. సి. డిపో సంసిద్ధత

మహబూబ్ నగర్, సెప్టెంబర్ 16

స్థానిక ఆర్. టి. సి. బస్సు డిపోలో పనిచేస్తున్న సిబ్బంది ఈనెల 9వ డిపో మేనేజర్ కార్యాలయంలో సమావేశమై రక్షణకృషికి ప్రభుత్వంతోసంపూర్ణంగా సహకరించాలని నిర్ణయిస్తూ తీర్మానించారు. సామూలుగా సిబ్బంది రోజుకు 8 గంటలు పనిచేస్తున్నారు

